
అవినీతిపై అక్షర సమరం
మన అంకుశం
సంచలన సాయంకాలం దినపత్రిక

ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 5 | సంచిక : 304 | సోమవారం 1 సెప్టెంబర్ 2025 | పేజీలు : 4 | వెల : 3/-



# ప్రజల కోసం 30 ఏళ్లుగా విశ్రాంతే తీసుకోలేదు



- అయినా అలసిపోయినట్టు ఎప్పుడైనా కన్పించానా..?
- పెన్షన్ అనేది పేదలకు ఇచ్చే దానం కాదు... ప్రభుత్వ బాధ్యత
- ఎమ్మెల్యేలు తప్పు చేస్తే నిలదీయగలుగుతున్నారు... ఇదీ మేం ఇచ్చిన స్వేచ్ఛ
- జగన్ అసెంబ్లీకి వచ్చి ప్రజా సమస్యలపై చర్చించాలి: సీఎం చంద్రబాబు



**అంకుశం ప్రత్యేక ప్రతినిధి రాజంపేట**

పేదల కోసం నిత్యం పని చేయాలి.. సంక్షేమం అందించాలి.. అందరి భవిష్యత్ బాగుండాలనే నిరంతరం ఆలోచిస్తున్నా అని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. సోమవారం ఆయన రాజంపేట నియోజకవర్గంలో పర్యటించి వృద్ధాప్య పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం రాజంపేట మండలంలోని బోయనపల్లి గ్రామ సరిహద్దులో ఉన్న దోబీఘాట్‌లను తనిఖీ చేసి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా 63,61, 380 మంది లబ్ధిదారులకు పెన్షన్ల పంపిణీకి రూ.2,746.52 కోట్లు విడుదల చేశాం. దోబీ ఘాట్లో షెడ్లు కావాలని.. బట్టలు ఆరేసుకునేలా సౌకర్యాలు కల్పించాలని కోరిన - మిగతా3లో



# తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయం



- పాలనా దక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయి
- చంద్రబాబు విజనరీ నేత. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్ళుగా స్వీకరించి ముందడుగు
- రైతు బజార్లు ఏర్పాటు, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్ ప్రారంభం, మీసేవా కేంద్రాలు ఏర్పాటు ఇలా ఎన్నో నూతన ఆవిష్కరణలు చేశారు
- ముందుచూపుతో దూరదృష్టితో అభివృద్ధి పథకాలు అమలు చేసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి అమరావతి**

ప్రణాళికాబద్ధంగా దూరదృష్టితో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టే దార్శనికుడు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కొనియాడారు. పాలనా దక్షతతో ఆయన చేపట్టిన కార్యక్రమాలు, సంస్కరణలు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిని పరుగులు పెట్టించాయని.. రెండు తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో ఆయన ముద్ర చిరస్మరణీయమని కీర్తించారు. - మిగతా3లో

## భాజపా నాయకులు కింగ్ మేకర్ కావాలి



- రాష్ట్రంలో భాజపాను గ్రామగ్రామాన తీసుకెళ్లి పటిష్ఠం చేసేందుకు ఒక కార్యాచరణ సిద్ధం చేస్తున్నాం
- భాజపా చీఫ్ పీవీఎన్ మాధవ్
- మన పార్టీ, మన జెండా' పేరుతో గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని శ్రేణులకు పిలుపు
- “కూటమి ప్రభుత్వంలో ఉన్నాం కానీ, సరైన ప్రాతినిధ్యం లేదనే అభిప్రాయం మూడు పార్టీల కేడర్‌లో ఓ అభిప్రాయంఉంది.
- కూటమిలో సముచిత స్థానం, స్థానిక ఎన్నికల్లో పదువులు తెచ్చుకోవాల్సిన అవసరముంది

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి ooooorాజమహేంద్రవరం**

రాష్ట్రంలో భాజపాను గ్రామగ్రామాన తీసుకెళ్లి పటిష్ఠం చేసేందుకు ఒక కార్యాచరణ సిద్ధం చేస్తున్నామని ఏపీ భాజపా చీఫ్ పీవీఎన్ మాధవ్ తెలిపారు. తూర్పు గోదావరి జిల్లా రాజమహేంద్రవరంలో జిల్లా స్థాయి విస్తృతసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. “మన పార్టీ, మన జెండా' పేరుతో గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని శ్రే ణులకు పిలుపునిచ్చారు. “కూటమి ప్రభుత్వంలో ఉన్నాం కానీ, సరైన ప్రాతినిధ్యం లేదనే అభిప్రాయం మూడు పా ర్టీల కేడర్‌లో ఓ అభిప్రాయంఉంది. కూటమిలో సముచిత స్థానం, స్థానిక ఎన్నికల్లో పదువులు తెచ్చుకోవాల్సిన అవసరముంది. గ్రామ, మండల, నియోజకవర్గ స్థాయిలో నాయకులు కింగ్/కింగ్‌మేకర్ కావాలి. ప్రజాక్షేత్రంలో పార్టీ నాయకులు తిరిగి ప్రజల సమస్యలకు పరిష్కారం విషయం లో చొరవ చూపాలి. కేంద్ర, రాష్ట్ర కూటమిప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి. వచ్చే రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టును పూర్తి చేసేందుకు కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. ఇప్పటికే రూ.15వేల - మిగతా3లో




## సెప్టెంబర్ ఆఖరిలోగా ఏపీపీఎస్సీ పరీక్షల ఫలితాలు

- ఓఎమ్మార్ షీట్‌ను అభ్యర్థులు సక్రమంగా పూర్తి చేయాలి
- కోర్టుల్లో కేసుల పెండింగ్ వల్ల డిప్యూటీ ఈవో, ఎఫ్ఆర్వో ఫలితాలు ఆలస్యం
- ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ**

అభ్యర్థులు పరీక్ష హాల్లో ఓఎమ్మార్ షీట్ లో చేసే చిన్న, చిన్న పొరపాట్లే వారి జీవితాలను తారుమారు చేస్తాయనే విషయాన్ని తెలుసుకుని ఓఎమ్మార్ షీట్ ను సక్రమంగా పూర్తి చేయాలని ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు తెలిపారు. ఏపీపీఎస్సీ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో కమిషన్ కార్యదర్శి పి. రాజాబాబు మాట్లాడుతూ అభ్యర్థులు పరీక్ష హాల్లో ఏ చిన్న తప్పు చేసినా - మిగతా3లో

## అన్నమయ్య ప్రాజెక్టు కన్నీటి వ్యధకు శాశ్వత పరిష్కారం చూపాలి



- ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల
- ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లు దాటినా పునర్‌నిర్మాణానికి దిక్కులేదు
- 39 మందిని బలిగొన్న ఘోర విపత్తులో జరిగిన నష్టాన్ని పూడ్చే మనసు ప్రభుత్వాలకు లేదు

**అంకుశం ప్రత్యేక ప్రతినిధి విజయవాడ**

గత వైకాపా, నేటి కూటమి ప్రభుత్వాలు కలిసి అన్నమయ్య ప్రాజెక్టును ‘అనాథ ప్రాజెక్టు’గా మార్చాయని ఏపీసీసీ అధ్యక్షురాలు షర్మిల విమర్శించారు. ప్రాజెక్టు కొట్టుకుపోయి ఐదేళ్లు దాటినా పునర్‌నిర్మాణానికి దిక్కులేదన్నారు. 39 మందిని బలిగొన్న ఘోర విపత్తులో జరిగిన నష్టాన్ని పూడ్చే మనసు ప్రభుత్వాలకు లేదని మండిపడ్డారు. ఐదు గ్రామాలు కొట్టుకుపోతే పునరావాసానికి రూపాయి ఇవ్వలేదని విమర్శించారు. “గత సీఎం జగన్ రూ.800 కోట్లతో మరమ్మతులు అంటూ హడావుడి తప్పా ప్రాజెక్టును కట్టింది లేదు. పునరుద్ధరణ పేరుతో మూడేళ్లు గడిపారే తప్ప తట్టెడు మట్టి వేయలేదు. బాధిత కుటుంబాలకు ఇళ్లు అందలేదు. చనిపోయిన వారి - మిగతా3లో

# భాజపా నాయకులు కింగ్ మేకర్ కావాలి

-మొదటిపేజీ తరువాయి

కోట్లు నిధులు ఇచ్చింది. జాతీయ రహదారులు, ఫ్లైఓవర్ బ్రిడ్జ్‌లు, రైల్వే ప్రాజెక్టుల నిర్మాణాలు పెద్ద ఎత్తున చేపట్టాం. రాష్ట్రాభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం ప్రతి గ్రామానికి నిధులు ఇస్తోంది. మోదీ 11 ఏళ్ల పాలనలో అభివృద్ధి పరుగులు పెడుతోంది.

**రాహుల్‌కి రాజకీయాల్లో ఉండడానికి అర్హత లేదు**

దేశానికి కాంగ్రెస్ తీరని అన్యాయం చేసింది. రాహుల్ గాంధీకి రాజకీయాల్లో ఉండే అర్హత లేదు. ప్రధాని మోదీ తల్లిని రాహుల్ గాంధీ విమర్శించడం చూస్తే ఆయన రాజకీయానికి అర్హుడా అనిపిస్తుంది. మరోవైపు పిల్ల కాంగ్రెస్ వైకాపా గత ఐదేళ్లల్లో రాష్ట్రాన్ని దోచేసింది"అని మాధవ్ విమర్శించారు.

**ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీఏకు 324సీట్లు**

మూల సిద్ధాంతం వదలకుండా నాయకత్వ పటిమతో, సమగ్ర విధానాలతో భాజపా ముందుకెళ్తోందని రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. 1980లో కేవలం రెండు స్థానాల నుంచి ప్రారంభమై, అధికారానికి చేరువైన భాజపా ప్రస్థానంలో కార్యకర్తల భాగస్వామ్యం ప్రధానమని చెప్పారు. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీఏకు 324సీట్లు వస్తాయని ఇండియా టుడే మూడ్ ఆఫ్ సర్వే తేల్చిందని, ఇప్పటికీ మోదీ పట్ల 58శాతం ప్రజలు విశ్వాసం కనబరుస్తున్నట్లు తేలిందని అన్నారు. "370 అధికరణం రద్దు, ట్రిపుల్ తలాక్ రద్దు వంటి ఎన్నో సాహసోపేత



నిర్ణయాలు మోదీ తీసుకున్నారు. 500 ఏళ్లకుపైగా ఎదురుచూస్తున్న అయోధ్యలో రామ మందిర నిర్మాణం కూడా జరిగింది. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటామని మోదీ ప్రకటించి ఆ మేరకు కార్యక్రమాలు చేస్తున్నారు. రాష్ట్రంలో గత వైకాపా ప్రభుత్వ అవినీతి, అరాచక పాలనకు వ్యతిరేకంగా ధైర్యంగా పోరాడిన ఘనత భాజపా కార్యకర్తలకే దక్కుతుంది. మాధవ్ చేపట్టిన పర్యటన అభినందనీయం. ఆయనకు అందరూ అండగా ఉండి పార్టీని పటిష్ఠం చేయాలి"అని అన్నారు

# త్రిశూల వ్యూహంలో పవన్


**విజయవాడ :** జనసేన ఫ్యూచర్ రాజకీయాల గురించి తన అంతరంగాన్ని బయటపెట్టారు డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్. అందుకు టైమ్ ఫిక్స్ చేసుకున్నారు. కేవలం తనకు దశాబ్దంపాటు సమయం ఇవ్వాలని పార్టీ కార్యకర్తలను ఆయన కోరారు. ఇంతకీ పవన్ అసలు టార్గెట్ వైసీపీ అని అంటున్నారు. ఇందుకు కారణాలు లేకపోలేదు. చీటికి మాటికీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పార్టీ కార్యకర్తలను ఒక్కటే కోరుతున్నారు. దశాబ్దంపాటు కూటమి బంధం బలంగా ఉంటుందని చెబుతున్నారు. దశాబ్ద కాలం తనకు సమయం ఇవ్వాలని, మిమ్మల్ని నాయకులుగా, దేశ నిర్మాణంలో కీలక వ్యక్తులుగా తీర్చిదిద్దే బాధ్యత తనది అని చెప్పుకొచ్చారు. ఈలోగా ఏపీలో అభివృద్ధి ఒక లెవల్‌కి వస్తుందన్నది కొందరు నేతల మాట. పార్టీ కూడా బలంగా తయారు అవుతుందని, అప్పుడు సొంతంగా పోటీ చేయాలన్నది జనసేనాని ఆలోచనగా చెబుతున్నారు. ఈ దశాబ్దం పాటు రాజకీయాలు ఏవిధంగా ఉంటాయన్నది కూడా వివరించారు. దసరా తర్వాత 'త్రిశూల్' కార్యక్రమం మొదలుపెడుతున్నట్లు మనసులోని మాట బయటపెట్టారు పవన్ కళ్యాణ్. ప్రతి క్రియాశీలక సభ్యుడికి గుర్తింపు, నాయకత్వం, భద్రతే ప్రధాన అంశాలుగా ఆ కార్యక్రమం ఉండబోతుందని వెల్లడించారు. మెంబర్‌షిప్ టు లీడర్‌షిప్ దిశగా అడుగులు వేస్తున్నారు. గ్రామం మొదలు నియోజకవర్గం, పార్లమెంటు, జిల్లా, రాష్ట్ర స్థాయి బలమైన శక్తిగా పార్టీని ఎదిగించాలన్నది జనసేన ఆలోచన. బాధ్యతలు మోయడంలో కుటుంబాన్ని విస్మరించానని, సినిమాలపై సరిగా దృష్టి పెట్టలేదన్నారు పవన్ కల్యాణ్. అన్నీ వదిలేశానేమో కానీ జన సైనికులు, వీర మహిళలపై సంపూర్ణ దృష్టి పెట్టానన్నారు. దాని ఫలితం దేశంలో ఘనమైన విషయం సాధించామన్నారు. 100 శాతం విజయం సాధించడమంటే ఆశామాషీ కాదన్నారు. నాయకులు కావాలనే ఆశయం ఉన్న ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేస్తానన్నారు. దేశ నిర్మాణం కోసం, బలోపేతం



కోసం కలిసి అడుగులు వేద్దామన్నారు. అన్నట్లు జనసేన సభకు జాతీయ పార్టీ లుక్ వచ్చింది. పార్టీ కార్యక్రమం కోసం జనసేన కార్యకర్తలు ఇతర రాష్ట్రాల నుంచి కూడా భారీగా తరలి వచ్చారు. ఒడిషా, కర్ణాటక, తమిళనాడు, తెలంగాణల నుంచి పెద్ద ఎత్తున కార్యకర్తలు హాజరయ్యారు. వారిలో కర్ణాటక కార్యకర్తలు ఆ రాష్ట్ర జెండాను తీసుకొచ్చారు. జనసేన జెండాలతో కలిపి ఆ జెండాను ప్రదర్శించారు. దీంతో పవన్ కల్యాణ్ ఆ జెండాతో పాటు కండువాలను తెప్పించుకుని మెడలో వేసుకుని జెండాను ఊపారు. దీంతో సభ జరుగుతున్న ప్రాంతం ఒక్కసారిగా మార్మోగిపోయింది. మనం బలహీనపడితే ఏపీలో మళ్లీ అరాచక పాలన వస్తుందని చెప్పకనే చెప్పారు. అందువల్లే కూటమి దశాబ్దంపాటు సాగాలన్నారు. అందుకే 15 ఏళ్ల పాటు రాజకీయ స్థిరత్వం అవసరమని నొక్కి వక్కానించారు. భాగస్వామ్య పక్షాలతో సమస్యలు తలెత్తితే సామరస్యంగా పరిష్కరించుకోవాలన్నారు. గడచిన ఐదేళ్లు తమ పార్టీ ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నా ఏనాడూ కేంద్రం సహాయం కోరలేదన్న విషయాన్ని గుర్తు చేశారు. దసరా తర్వాత త్రిశూల్ కార్యక్రమం: పవన్ కళ్యాణ్. ప్రతి క్రియాశీలక సభ్యుడికి గుర్తింపు, నాయకత్వం, భద్రతే ప్రధాన అంశాలుగా త్రిశూల్ కార్యక్రమం. నాయకులు కావాలనే ఆశయం ఉన్న ప్రతి ఒక్కరికీ దిశానిర్దేశం చేస్తాను.

# వాహనదారులకు ఆర్టీఏ మెసేజ్‌లు

**విజయవాడ :** "ఏపీలోని వాహనదారులకు ముఖ్యమైన గమనిక.. మీకు డ్రైవింగ్ లైసెన్స్ , వాహనానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ (ఆర్సీ) ఉందా.. అయితే వెంటనే అందులోని మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోండి. ఆధార్ ధ్రువీకరణ ద్వారా సెల్ ఫోన్ నంబర్లను అప్‌డేట్ చేసుకోండి.." అంటూ ఏపీ రవాణా శాఖ నుంచి వాహనదారులకు మెసేజులు వస్తున్నాయి. ఆన్‌లైన్‌లో ఎవరికి వారే వ్యక్తిగతంగా ఈ పని చేసుకోవచ్చని.. ఇందుకోసం ని పోర్టల్‌ను సందర్శించాలని రవాణాశాఖ సంక్షిప్త సందేశాలు పంపిస్తోంది. ఆ పోర్టల్‌లో ఆర్సీ, లైసెన్సు వివరాలను మొబైల్ నంబరుతో అప్‌డేట్ చేసుకోవాలని సూచిస్తోంది. ఇదంతా ఎందుకంటే కేంద్ర ప్రభుత్వం పరివాహన్ సేవ అనే పోర్టల్ అందుబాటులోకి తెచ్చిన సంగతి తెలిసిందే. అన్ని రాష్ట్రాల రవాణాశాఖ సేవలను ఇందులోకి మారుస్తున్నారు. అయితే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి సంబంధించి రవాణా శాఖ సేవలు ఈ ప్రగతి.ఓఆర్జీలో ఉన్నాయి. ఈ నేపథ్యంలో ఇందులోని వివరాలను కూడా పరివాహన్‌లోకి మార్చారు. అయితే కొన్ని డ్రైవింగ్ లైసెన్సులు, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ల వివరాలు అప్‌డేట్ కాలేదు. ఈ నేపథ్యంలో ఇలాంటి వాటిని వాహనదారులు సొంతంగా ఆధార్ ధ్రువీకరణ ద్వారా అప్‌డేట్ చేసుకోవాలని రవాణా శాఖ సూచిస్తోంది. మొబైల్ నంబర్లను అప్‌డేట్ చేసుకోవాలనుకుంటే వాహనదారులు ముందుగా పరివాహనసేవాస్ అనే పోర్టల్‌లోకి వెళ్లాలి. ఆ తర్వాత పరివాహన్ పేజీలోకి వెళ్లాలి. ఆ పేజీలో పలు రకాల సేవలు ఉంటాయి. అందులో ఏదో ఒక సేవ పైన క్లిక్ చేయగానే అప్‌డేట్ యువర్ మొబైల్ నంబర్ అంటూ స్క్రీన్ మీద వస్తుంది. ఇందులో వాహన్, సారథి అంటూ క్యూఆర్ కోడ్లు, వెబ్‌సైట్ లింకులు దర్శనమిస్తాయి. మొబైల్‌లో అప్‌డేట్ చేసుకునే వారు.. ఖీఖీ కోడ్ స్కాన్ చేసి అప్ డేట్ చేసుకోవచ్చు. కంప్యూటర్లు, ల్యాప్‌టాప్ ద్వారా అయితే లింక్‌లను క్లిక్ చేసి అప్‌డేట్ చేసుకోవాల్సి ఉంటుంది. ఇక



వాహన్, సారథి రెండింటిలోనూ వివరాలు ఇవ్వాల్సి ఉంటుంది. వాహన్‌లో అయితే.. వాహనాల ఆర్సీలను మొబైల్ నంబర్‌తో లింక్ చేసుకోవాల్సి ఉంటుంది. రిజిస్ట్రేషన్, ఛాసిస్, ఇంజిన్ నంబర్ల వివరాలను నింపి.. ఆర్సీలోని వివరాలను నమోదు చేయాల్సి ఉంటుంది. ఆ తర్వాత క్యాప్చా నమోదు చేసి.. వ్యాలిడేట్ మీద క్లిక్ చేయాల్సి ఉంటుంది. అనంతరం ఆధార్ కార్డు నంబరు, ఆధార్ కార్డులో ఉన్నట్టుగానే పేరు నమోజు చేయాలి. మొబైల్ నంబరు నమోదు చేసి వెరిఫై మీద క్లిక్ చేయాలి. దీంతో మొబైల్ నంబరు.. ఆర్సీకి లింక్ అవుతుంది. అప్పటికే మొబైల్ నంబర్ లింక్ చేసినవారు మళ్లీ చేయాల్సిన అవసరం లేదు. మరోవైపు సారథిలో అయితే డ్రైవింగ్ లైసెన్సులను మొబైల్ నంబర్‌తో అప్‌డేట్ చేసుకోవాలి. డ్రైవింగ్ లైసెన్సు నంబరు, పుట్టినరోజు, ఇతరత్రా వివరాలు నమోదు చేయాలి. ఆ తర్వాత క్యాప్చా నమోదు చేసి.. ఆధార్ కార్డు వివరాలు ఎంటర్ చేస్తే.. ఓటీపీ వస్తుంది. ఈ ఓటీపీని నమోదు చేసి సబ్మిట్ బటన్ నొక్కితే.. డ్రైవింగ్ లైసెన్సు వివరాలు మొబైల్ నంబర్‌తో లింక్ అవుతాయి. ఇలా చేస్తే భవిష్యత్తులో డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువల్, రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్ బదిలీ సులువుగా ఉంటుందని అధికారులు చెప్తున్నారు

## తెలుగు రాష్ట్రాల అభివృద్ధిలో చంద్రబాబు ముద్ర చిరస్మరణీయం

-మొదటిపేజీ తరువాయి

ముఖ్యమంత్రిగా తొలిసారి ప్రమాణం చేసి సెప్టెంబర్ 1, 2025 నాటికి సరిగ్గా 30 ఏళ్ళు పూర్తయిన సందర్భంగా సీఎం చంద్రబాబుకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. చంద్రబాబు విజనరీ నేత. పాలనలో ఎన్ని ప్రతికూలతలు ఎదురైనా వాటిని సవాళ్ళుగా స్వీకరించి ముందడుగు వేశారు. 90ల్లో దూరదృష్టితో ఐటీకి పెద్ద పీట వేయడం వల్లే తెలుగు రాష్ట్రాల్లో మారుమూల గ్రామాల నుంచి ఐటీ ఉద్యోగులు వచ్చారు. హైదరాబాద్ మాదాపూర్ ప్రాంతంలోని కొండగుట్టలను ఐటీ రంగానికి కేరాఫ్ అడ్రస్ గా మార్చిన ఘనత ఆయనకే దక్కుతుంది. రైతు బజార్లు ఏర్పాటు, డ్వాక్రా సంఘాల స్థాపన, పేదలకు వెలుగు ప్రాజెక్ట్ ప్రారంభం, మీసేవా కేంద్రాలు ఏర్పాటు ఇలా ఎన్నో నూతన ఆవిష్కరణలు చేశారు. ముందుచూపుతో దూరదృష్టితో అభివృద్ధి పథకాలు అమలు చేసి ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచారన్నారు. పాలనలో ఎదురైన ప్రతికూలతలను సమర్థవంతంగా ఎదుర్కొంటూ రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో నడిపారని పవన్ కళ్యాణ్ కొనియాడారు. రాష్ట్ర విభజన అనంతరం క్లిష్ట సమయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా చంద్రబాబు బాధ్యతలు చేపట్టారు. రాజధాని లేని రాష్ట్రంగా ఉన్న ఏపీని అభివృద్ధి దిశగా నడిపేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్లారు. ప్రజా రాజధానిగా అమరావతి, రాష్ట్రానికి జీవనాడి లాంటి పోలవరం ప్రాజెక్ట్ సహా పారిశ్రామికాభివృద్ధి లక్ష్యంగా 2014లో పాలన మొదలుపెట్టారు. అనంతరం 2024లోనూ మరింత క్లిష్ట పరిస్థితుల్లో పాలన పగ్గాలు తీసుకున్నారు. కఠిన సవాళ్ళు ముందున్నా దృఢ చిత్తంతో పాలన వ్యవస్థను ముందుకు తీసుకువెళ్తున్నారు. రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా కేంద్రంతో సత్సంబంధాలు కొనసాగిస్తూ అభివృద్ధి పనులను పట్టాలెక్కిస్తున్నారు. వివిధ ప్రాజెక్టులకు పెద్ద మొత్తాల్లో నిధులు సాధించడం చంద్రబాబు గారి నాయకత్వ లక్షణాలు తెలియచేస్తాయి. పాలనా వ్యవహారాల్లో సాంకేతికతను వినియోగిస్తూ ప్రజలకు సత్వర సేవలు అందేలా చేస్తున్నారు. దార్శనికత కలిగిన గౌరవ ముఖ్యమంత్రి గారి దిశానిర్దేశంలో మంత్రివర్గం ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి నిబద్ధతతో పని చేస్తోందని పవన్ కళ్యాణ్ లేఖలో పేర్కొన్నారు.

## ప్రజల కోసం 30 ఏళ్లుగా విశ్రాంతే తీసుకోలేదు

-మొదటిపేజీ తరువాయి

రజకులు. వారు కోరిన విధంగా షెడ్లు నిర్మించాలని అధికారులకు సీఎం ఆదేశం. దోబీ ఘాట్లో ఇంకా ఏమైనా సౌకర్యాలు కావాలేమో తెలుసుకుని ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి సూచన. దివ్యాంగులు కాని వారికి.. వైసీపీ కార్యకర్తలకు గత ప్రభుత్వం పెన్షన్లు ఇచ్చింది. అర్హులకు పెన్షన్ ఇవ్వాలి... ప్రభుత్వ సంపద పేదలకే పంచి పెట్టాలి. చెడును చెడుగా.. మంచిని మంచిగా చెప్పడాన్ని ప్రతి ఒక్కరూ అలవాటు చేసుకోవాలి. 30 ఏళ్లల్లో ఒక్కనాడైనా విరామం తీసుకున్నానా..? ఒక్క రోజైనా అలసిపోయినట్టు కన్పించానా..? 30 ఏళ్ల కాలంలో ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొన్నాను. ఈ 30 ఏళ్ల కాలంలో సంపద సృష్టించి.. సంక్షేమం చేయడమే నాకు కలిగిన తృప్తి. టీడీపీ ప్రభుత్వం చేసిన మంచిని గుర్తు పెట్టుకోండి.. అభివద్ధి వైంకుఠపాళి కాకూడదు. 2019లో ప్రభుత్వం మారింది.. రాష్ట్రంలో విధ్వంసం జరిగింది. పవన్ కళ్యాణ్ సహకారంతో రాష్ట్రాన్ని అభివద్ధి చేసేందుకు కలిసి పోటీ చేశాం. 2024 ఎన్నికల్లో కూటమి గెలిచింది... ప్రజలకు స్వేచ్ఛ వచ్చింది.. భయం లేకుండా మాట్లాడగలుగుతున్నారు. ఎమ్మెల్యేలు తప్పు చేస్తే నిలదీయగలుగుతున్నారు... ఇదీ మేం ఇచ్చిన స్వేచ్ఛ. వైసీపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు సవాల్. అసెంబ్లీకి వచ్చి చర్చించాలన్న చంద్రబాబు. సిద్ధం సిద్ధం అని నినాదాలు చేసిన వారికి సవాల్ విసురుతున్నాను. వైసీపీని సూటిగా అడుగుతున్నాను... అసెంబ్లీకి వచ్చేందుకు వైసీపీ సిద్ధమా.. అసెంబ్లీకి రండి.. ఎవరిది విధ్వంసమో... ఎవరిది అభివద్ధో... సంక్షేమం ఎవరు అందించగలరో చర్చకు నేను సిద్ధం. బాబాయ్ హత్యపై చర్చకు సిద్ధం. పులివెందుల, ఒంటిమిట్ట ఎన్నికలపై చర్చకు సిద్ధం. దళిత డ్రైవరును డోర్ డెలివరీ చేసిన ఘటనపై చర్చకు సిద్ధం. కోడికత్తి డ్రామా, గులక రాయి డ్రామాలపై సిద్ధం. క్లైమోర్ మైన్లతో పేల్చినా.. నేను చలించలేదు... నేను మీలా డ్రామాలు ఆడడం లేదని సీఎం పేర్కొన్నారు.

## సెప్టెంబర్ ఆఖరిలోగా ఏపీపీఎస్సీ పరీక్షల ఫలితాలు

-మొదటిపేజీ తరువాయి

వారి శ్రమ వధా అవుతుందని, లక్షల మంది పరీక్ష రాస్తున్నారనే విషయం గుర్తించుకోవాలన్నారు. ఈ నెల 7 వ తేదీన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్, అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ మరియు ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ పోస్టులకు పరీక్ష నిర్వహించనున్నామన్నారు. అభ్యర్థులకు ఏబీసీడీ సిరీస్ లలో ఏదో ఒకదాన్ని ఎంపిక చేసిన ప్రశ్నాపత్రం అందిస్తామన్నారు. ఎలాంటి తప్పులు లేకుండా ఓఎమ్ఆర్ షీట్ ను జాగ్రత్తగా నింపాల్సి ఉందన్నారు. అభ్యర్థులు తప్పులు చేస్తే ఓఎమ్ఆర్ షీట్ ఇన్ వాలిడ్ అవుతుందని, దిద్దినా, కొట్టివేసినా, గోళ్లతో చెరిపివేసినా, వైట్ నర్ పెట్టినా ట్యాంపరింగ్ అయినట్లు ఏపీపీఎస్సీ భావిస్తుందన్నారు. ట్యాంపరింగ్ చేసిన ఓఎమ్ఆర్ షీట్లను పరిగణలోనికి తీసుకోవడం జరగదన్నారు. ఏపీపీఎస్సీ నిర్వహించే ఆయా పరీక్షల్లో అభ్యర్థులు ఏవిధమైన పొరపాట్లు లేకుండా ఓఎమ్మార్ షీట్ ను పూర్తి చేయాలని, ఎక్కువ మంది ఓఎమ్మార్ షీట్స్ లలో పొరపాట్లు చేస్తున్నారన్నారు. ఓఎమ్మార్ షీట్స్ పూర్తి చేయటానికి బ్లాక్ లేదా బ్లూ పెన్స్ ను ఉపయోగించి మాత్రమే పూర్తి చేయాలన్నారు. ఫారెస్ట్ ఉద్యోగాల పరీక్ష ల్లో 1/3 నెగెటివ్ మార్కులు ఉన్నాయి కాభట్టి అభ్యర్థులు జాగ్రత్తగా ఆలోచించి సమాధానాలు ఆయా వత్తాల్లో నింపాలన్నారు. గ్రూప్%-%1, గ్రూపు%-%2 పరీక్షలకు సంబంధించిన కోర్టు సమస్య పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు పరీక్షలు నిర్వహించడం జరిగిందని, క్వాలిఫికేషన్ కు సంబంధించి వివాదం పరిష్కారం కాగానే ఫలితాలు వెల్లడిస్తామన్నారు. కోర్టుల్లో కేసుల పెండింగ్ వల్ల డిప్యూటీ ఈవో, ఎఫ్ఆర్వో ఫలితాలు ఆలస్యం అవుతున్నాయన్నారు. ఇప్పటి వరకు 1600 పోస్టుల భర్తీకి ఏపీపీఎస్సీ వివిధ నోటిఫికేషన్లు ఇచ్చిందన్నారు. ఈ నెలాఖరుకు వివిధ పోస్టుల భర్తీకి సంబంధించి మరో 16 నోటిఫికేషన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. పారదర్శకంగా వాల్యుయేషన్ పూర్తి చేసి ఫలితాలు విడుదల చేస్తామన్నారు. కోర్టుల్లో కేసుల ఉండటం వల్ల పరీక్షా ఫలితాలు ప్రకటించటం ఆలస్యం అవుతుందన్నారు. సోషల్ మీడియాలో ఏపీపీఎస్సీ పై తప్పుడు సమాచారాన్ని అందిస్తున్నారని, అది కరెక్ట్ కాదన్నారు. మహిళా రిజర్వేషన్ (హారిజాంటల్) కు సంబంధించి వివాదం వల్ల కొన్ని పోస్టుల ఫలితాలు సిద్ధంగా ఉన్నా ప్రకటించలేకపోతున్నామని కార్యదర్శి రాజబాబు తెలిపారు.

కార్యక్రమంలో ఏపీపీఎస్సీ అడిషనల్ సెక్రటరీ ఐఎన్. మూర్తి, జాయింట్ సెక్రటరీ లు కేవీ ప్రసాద్, జీకే ప్రసూన లు పాల్గొన్నారు.

## అన్నమయ్య ప్రాజెక్టు కన్నీటి వ్యథకు శాశ్వత పరిష్కారం చూపాలి

-మొదటిపేజీ తరువాయి

కుటుంబాలకు ఉద్యోగాలు దక్కలేదు. ఇసుక మాఫియాతో ప్రాజెక్టుకు గండి పడితే అసెంబ్లీ వేదికగా హైలెవల్ కమిటీని ఏర్పాటు చేస్తాం, దర్యాప్తు కొనసాగిస్తామని కాలయాపన తప్ప జగన్ చేసింది ఏమీలేదు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలో ప్రాజెక్టు కడతామని చెప్పి చంద్రబాబు మోసం చేశారు. రాజంపేటకు రెండు సార్లు వచ్చిపోయినా ప్రాజెక్టు పనులకు మోక్షం లేదు. రూ.340 కోట్లతో మరమ్మతులు అని చెప్పి రూపాయి కూడా ఇవ్వలేదు. రాజంపేట వేదికగా మళ్లీ మాయమాటలు చెప్పారు తప్పిస్తే ప్రాజెక్టు నిర్మాణంపై దిశా-నిర్దేశం లేకపోవడం శోచనీయం. అన్నమయ్య కన్నీటి వ్యధకు శాశ్వత పరిష్కారం చూపాలి. వెంటనే పూర్తి స్థాయి నిధులు కేటాయించి ప్రాజెక్టును పూర్తి చేయాలి. సర్వం కోల్పోయిన కుటుంబాలను ఆదుకోవాలి. కాంగ్రెస్ పక్షాన కూటమి ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం"అని షర్మిల అన్నారు. కడప పర్యటనకు వచ్చిన ఏపీసీసీ చీఫ్ షర్మిలను చూసేందుకు ఓ దివ్యాంగుడు కర్నూలు నుంచి వచ్చాడు. ఆమెను కలిసి పుష్పగుచ్ఛం అందజేశాడు. ఆ ఫొటోను షర్మిల సోషల్ మీడియాలో పోస్టు చేశారు. అభిమానానికి అంగవైకల్యం అడ్డు కాదని తమ్ముడు సంజీవ్‌ను చూస్తే అర్థమవుతోందన్నారు. వైఎస్సార్ మీద తమ్ముడికి ఉన్న ప్రేమ కనిపించిందని చెప్పారు. తమలాంటి దివ్యాంగుల జీవితాల్లో వికాసం రావాలంటే కాంగ్రెస్ పార్టీ మళ్లీ అధికారంలోకి రావాలని, వైఎస్సార్ సంక్షేమ పాలన కాంగ్రెస్‌తోనే సాధ్యమని తమ్ముడు చెప్పిన మాటలు నూతన ఉత్తేజాన్ని కలిగించాయని పోస్టులో పేర్కొన్నారు.

# చంద్రబాబుని చూసి ఎన్నో నేర్చుకున్నాం





**– ఆయన నాకు రాజకీయ గురువులాంటి వారు.. ఎమ్మెల్యే పరిటాల సునీత**

**– సీఎంగా చంద్రబాబు 30ఏళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా సంబరాలు**

**– చంద్రబాబు స్ఫూర్తితోనే రాప్తాడు అభివృద్ధి చేస్తున్నామన్న సునీత**

**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 1:** చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో నేను ఐదేళ్ల పాటు మంత్రిగా పని చేయడం అదృష్టంగా భావిస్తున్నానని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. ముఖ్యమంత్రిగా చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసి మూడు దశాబ్దాలైన సందర్భంగా ఆమె అనంతపురంలో సంబరాలు చేసుకున్నారు. తన క్యాంపు కార్యాలయంలో రాప్తాడు నియోజకవర్గ నాయకులతో కలిసి కేక్ కట్ చేసి తమ ఆనందాన్ని వ్యక్తం చేశారు. రాప్తాడు నియోజకవర్గ ప్రజల తరుపున ముఖ్యమంత్రి చంద్రబాబుకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చంద్రబాబు సీఎంగా తొలిసారి బాధ్యతలు చేపట్టి నేటితో 30 ఏళ్లు పూర్తైందని.. తెలుగు నేలపై 4 సార్లు సీఎంగా పనిచేసిన ఏకైక వ్యక్తి చంద్రబాబు అన్నారు. ఇది రానున్న రోజుల్లో ఎవరూ సాధించలేని ఘనత అన్నారు. తన జీవితంలో ఎన్నో సంక్షోభాలు, అవరోధాలు ఎదుర్కొని నిలబడ్డారని.. పార్టీ కూడా ఎన్నో సంక్షోభాలు చూసినా ఆయన చాణిక్యతతో మళ్లీ విజయాల్ని అందించారన్నారు.. హైదరాబాద్ లాంటి మహానగరానికి అంత కీర్తి ఉందంటే అది చంద్రబాబు ఘనతేనన్నారు. ఆరోజు హైటెక్ సిటి నిర్మించకపోయి ఉంటే.. హైదరాబాద్ పరిస్థితి మరోలా ఉండేదన్నారు. మొదటి నుంచి యువత కొత్త మార్గంలో వెళ్లేలా చూస్తున్న నాయకుడు చంద్రబాబు అన్నారు. చిన్నపిల్లాడి దగ్గర నుంచి వృద్ధుల వరకు ప్రతి ఒక్కరికీ చంద్రబాబే స్ఫూర్తిగా ఉంటారన్నారు. టెక్నాలజీతో ఏమైనా సాధించవచ్చని మొదటి నుంచి నమ్మారని.. ఇప్పుడు వ్యవసాయంలోకి కూడా టెక్నాలజీని తీసుకొచ్చి కొంత పుంతలు తొక్కిస్తున్నారన్నారు. ఆ రోజు డ్రిప్పు, స్ప్రింక్లర్లను రాష్ట్రానికి పరిచయం చేశారని.. ఇప్పుడు డ్రోన్ ల ద్వారా పిచికారి చేసే విధానాన్ని తీసుకొచ్చారన్నారు. ఇలా అనేక నిర్ణయాలు, అంశాలు ఆయన నుంచి స్ఫూర్తి పొందానన్నారు. తనను రాజకీయంగా ప్రోత్సహించిన ఆయన.. ఏ కష్టం వచ్చినా వెన్నంటే నిలిచారన్నారు. రాజకీయాల్లో కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాకు గురువు లాంటి వారని ఎమ్మెల్యే సునీత అన్నారు...

# చంద్రన్న పాలనలో సంక్షేమ రాజ్యం





**– వైసీపీ పై మంత్రి సవిత ఫైర్**

**– ప్రజలకు న్యాయం చేసేది టిడిపి : మంత్రి సవిత**

**అంకుశం న్యూస్ పెనుకొండ సెప్టెంబర్ 1:** రాష్ట్ర చరిత్రలో ఎన్నడూ లేని విధంగా సీఎం చంద్రబాబు నాయకత్వంలో సంక్షేమ రాజ్యం కొనసాగుతున్నదని ఇచ్చిన ప్రతి మాటను హామీని నెరవేర్చమని బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత అన్నారుకూటమి ప్రభుత్వంపై వైసీపీ నాయకులు తప్పుడు ప్రచారాలు చేస్తున్నారని, తమ ఉనికి చాటుకోవడానికి రప్ప రప్ప అంటూ డైలాగులు చెప్తున్నారని మంత్రి సవిత మండిపడ్డారు. శ్రీ సత్య సాయి జిల్లా సోమందేపల్లి మండలం బ్రాహ్మణపల్లిలో సోమవారం పెన్షన్లు పంపిణీ చేశారు ., వృద్ధులు, వితంతువులు, వికలాంగులకు మంత్రి పెన్షన్ అందించి కూటమి ప్రభుత్వం ఎలా ఉంది, ప్రతి నెల మీకు పెన్షన్ వస్తున్నాయా అంటూ తెలిపారు, ఆంధ్రప్రదేశ్లో ప్రతి ఒక్కరికి న్యాయం చేస్తూ కూటమి ప్రభుత్వం ముందుకెల్తోందని, ఇచ్చిన మాట ప్రకారం పెన్షన్ దారులకు ప్రతినెల 1వ తేదీన ఇళ్ల వద్దకే వెళ్లి 4000 రూపాయలు పెన్షన్ అందిస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడు అన్నారు, అనంతరం మీడియాతో మాట్లాడుతూ సూపర్ సిక్స్ హామీలు అమలు చేయడంలో చంద్రబాబు నాయుడు సక్సెస్ అయ్యారని, మహాశక్తి పథకం కింద మహిళలకు ఉచిత గ్యాస్ సిలిండర్ తో పాటు ఉచిత బస్సు పథకం అమలు చేశారని, తల్లికి వందనం పథకం కింద ఇంటిలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి తల్లికి వందనం కింద విద్యార్థులు తల్లుల ఖాతాలలో జమచేసామన్నారు., అటు పోలవరం పనులు పూర్తిచేస్తూ ఇటు ఆంధ్రప్రదేశ్ ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారు అన్నారు, రానున్న రోజుల్లో కీయా తరహా పరిశ్రమలు మరెన్నో ఆంధ్రప్రదేశ్ కు రానున్నాయని, కృష్ణా జలాలను కుప్పం వరకు తీసుకెళ్లి ప్రతి ఎకరం కృష్ణా జలాలతో తడిచేలా చేసిన ఘనత మా నాయకుడు దక్కుతుందన్నారు, వైసీపీ పార్టీ లేనిపోని రాద్ధాంతాలు చేస్తూ, వికలాంగులకు పెన్షన్లు తీసేసామంటూ కూటమి ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని, వారు చేసే ప్రతి విమర్శ అపార్థం అనడానికి నిదర్శనం ధర్మవరంలో జరిగిన సంఘటన అన్నారు, చెయ్యి ఉన్న ఓ వ్యక్తి చేయలేకుండా వీడియో చేస్తూ తన పెన్షన్ పీకేసారంటూ కూటమి ప్రభుత్వం మీద ఆ వాస్తవాలు పోస్ట్ చేశారని, మరుసటి రోజే ఆ వ్యక్తి మద్యం తాగుతూ చిందులేస్తూ వీడియో బయటకి రావడంతో అతని వికలాంగుడు కాదని పోలీసులు గుర్తించాలని, ఈ విషయంలో ధర్మవరం పోలీసులను అభినందించాలి అన్నారు మంత్రి, వైసీపీ పార్టీ ఎన్ని సినిమా డైలాగులు చెప్పిన వినే వారు ఎవరు లేరని, కూటమి ప్రభుత్వానికి ఎదురు లేదని, రానున్న రోజుల్లో మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి ప్రపంచం మొత్తం ఆంధ్రప్రదేశ్ వైపు చూసేలా ఏపీని స్వర్ణాంధ్రప్రదేశ్ గా సీఎం చంద్రబాబు నాయుడు నిలబెడతారన్నారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు...

# చంద్రన్న పాలన దేశానికే ఆదర్శంగా నిలిచింది.. పరిటాల శ్రీరామ్





**– సీఎంగా చంద్రబాబు 30ఏళ్లు పూర్తైన సందర్భంగా సంబరాలు**

**– ఆయన నడిచిన దారే.. మాలాంటి యువతకు మార్గదర్శనం.. శ్రీరామ్**

**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 1:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ పై ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చెరగని ముద్ర వేశారని.. ధర్మవరం నియోజకవర్గ టిడిపి ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. చంద్రబాబు సీఎంగా పదవి చేపట్టి 30 ఏళ్లు పూర్తైన సందర్భంగా శ్రీరామ్ ఆధ్వర్యంలో ధర్మవరం నియోజకవర్గ నాయకులు సంబరాలు చేసుకున్నారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో టీడీపీ నాయకుల సమక్షంలో శ్రీరామ్ కేక్ కట్ చేశారు. కంగ్రాట్స్ సీఎం సర్ అంటూ నాయకులు నినాదాలు చేశారు. ధర్మవరం నియోజకవర్గ నాయకులు, కార్యకర్తల తరుపున శ్రీరామ్ ముఖ్యమంత్రికి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఒక సామాన్య రైతు బిడ్డగా పుట్టి.. విద్యార్థి దశ నుంచే పోరాటాలతో రాజకీయాల్లో ఎదిగిన వ్యక్తి చంద్రబాబు అన్నారు. రాజకీయాల్లో రాణించడం కష్టంగా ఉన్న ఆ రోజుల్లోనే ఆయన ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి.. ఒక రోల్ మోడల్ గా నిలిచారన్నారు. దీనికి ప్రధాన కారణం ఆయన ముందు చూపు, ఆలోచన పరిజ్ఞానం, రాజకీయ చతురతతో పాటు అభివృద్ధిపై ఆయనకున్న విజన్ అని శ్రీరామ్ అన్నారు. ఇన్నేళ్ల పాటు పార్టీ సమర్థవంతంగా నడపటంతో పాటు నాలుగు సార్లు ముఖ్యమంత్రి అయ్యారంటే రాష్ట్రంలో ఈ ఘనత భవిష్యత్ లో కూడా ఎవరికీ ఉండదన్నారు. ఆరోజు హైటెక్ సిటీ నుంచి నేటి అమరావతి, పీ4 వరకు ఆయన తీసుకున్న నిర్ణయాల్లో ప్రతిదీ సంచలనమేనన్నారు. విమర్శలు చేసిన నోళ్లు మూత పడేలా ఆయన పాలన సాగించి చూపించారన్నారు. ఆయన విద్యార్థి దశ నుంచి సాగించిన ప్రయాణం.. మా లాంటి యువతకు ఆదర్శం అన్నారు. ఆయన మరో పదేళ్ల పాటు రాష్ట్రాన్ని ముందుకు నడిపించే శక్తిని ఆ భగవంతుడు ఇవ్వాలని శ్రీరామ్ కోరుకున్నారు...

## "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి

**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 01:** అనపర్తి మండలం రామవరంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఇచ్చిన మాట ప్రకారం "ఎన్టీఆర్ భరోసా" సామాజిక పెన్షన్లు కార్యక్రమం లో భాగంగా "వృద్ధులకు పెన్షన్ రూ.4,000/- , దివ్యాంగులకు రూ. 6,000/-,డైయాలసిస్ పేషంట్లకు రూ. 15,000/- పెన్షన్లను పెన్షన్ దారులకు, అసలైన దివ్యాంగులకు, పెషన్లు తొలగించడం జరగదు, వైసీపీ ప్రభుత్వంలో ఇచ్చిన భోగాస్ పెషన్లు మాత్రమే తొలగించడం జరుగుతుందన్న అనపర్తి శాసన సభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి. ఈ కార్యక్రమంలో అనపర్తి మండల ఎన్ డి ఏ నాయకులు, కార్యకర్తలు, రామవరం కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## పేద ప్రజలకుసీఎంఆర్ఎఫ్ ఒక వరం


**– సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ సందర్భంగా ఎమ్మెల్యే పరిటాల సునీత**

**– 5మందికి రూ.2.76లక్షల చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే సునీత**



**అంకుశం న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 1:**రాష్ట్రంలో పేద ప్రజలకు ఆరోగ్య సమస్యలుంటే ఉంటే వారికి అన్ని విధాలుగా అండగా ఉండేందుకు సీఎంఆర్ఎఫ్ ఎంతగానో ఉపయోగపడుతున్నదనిప్రజల ఆరోగ్యం విషయంలో ఈ ప్రభుత్వం ఖర్చులు చూడటం లేదని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. రాప్తాడు నియోజకవర్గానికి చెందిన పలువురు లబ్దిదారులకు ఆమె సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతపురం, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి, రామగిరి మండలాలకు చెందిన 5మందికి 2లక్షల, 76వేల విలువైన చెక్కులను అందజేశారు. అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు చెక్కులు అందజేసి.. వారి ఆరోగ్య పరిస్థితి గురించి ఆరాతీశారు. కష్ట సమయంలో తమకు సాయం అందించినందుకు ఎమ్మెల్యే సునీతతో పాటు ముఖ్యమంత్రి చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలందరకీ మెరుగైన వైద్య సేవలు అందేలా ప్రభుత్వం పని చేస్తోందన్నారు. ఎక్కడైనా ఆరోగ్య శ్రీ వర్తించని పక్షంలో ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్సలు పొంది ఆర్థికంగా ఇబ్బంది పడుతున్న వారిని సీఎంఆర్ఎఫ్ ద్వారా అదుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటికే రాప్తాడు నియోజకవర్గంలో ఎంతో మందికి ఈ సాయం అందిందన్నారు. అడిగిన వెంటనే స్పందిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఎమ్మెల్యే సునీత కృతజ్ఞతలు తెలిపారు...

## లబ్ధిదారులకు పింఛన్ల పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్



**అంకుశం ప్రతినిధిపుట్టపర్తి, సెప్టెంబర్, 01 :** సామాజిక భద్రతే ప్రభుత్వ లక్ష్యమని జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ అన్నారు. సోమవారం పుట్టపర్తి మండలం, పెడబల్లి గ్రామ పంచాయతీ లో లబ్ధిదారులకు సామాజిక పింఛన్లను జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ పంపిణీ చేశారు. గ్రామానికి చెందిన రామ లక్ష్మమ్మ, 70 సం.లుబెడ్ రిడెన్) రూ.15000/-,లివీరేష్, 40 సం.లు రూ.15000/-(బెడ్ రిడెన్) లకు పెన్షన్ కలెక్టర్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్ లబ్దిదారులతో వ్యక్తిగతంగా మాట్లాడి వారి సమస్యలు తెలుసుకుని, అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పథకాల లబ్దిని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్పెషల్ ఆఫీసర్ శుభదాసు, ఎంపిడిఓ నాగేశ్వర రెడ్డి, తహసీల్దార్ కళ్యాణ్ చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.

## పింఛన్లతో నిరుపేదలకు భరోసా-లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ లో ఎమ్మెల్యే బండారు



**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 01:** ప్రతి నెల ఒకటో తేదీన నిరుపేదల ఇళ్ల వద్దకే ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందిస్తూ కూటమి ప్రభుత్వం నిరుపేదల కళ్ళల్లో ఆనందం నింపుతుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు.సోమవారం కొత్తపేట మండలం ఖండ్రిగ గ్రామంలో పింఛన్లు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ సొమ్ములను అందించారు. ఒక్క కొత్తపేట నియోజకవర్గంలోనే ప్రతి నెలా 42,522 మందికి 18,47,62,000 కోట్ల సొమ్ములను అందిస్తుందన్నారు. దేశంలోనే అతిపెద్ద సంక్షేమ పథకంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పింఛన్ల పంపిణీ పథకం నిలిచిందని ఆయన అన్నారు.సామాజిక, ఆర్థిక భద్రత కోసం పింఛన్లు అందిస్తున్నామన్నారు. పెన్షన్ల పంపిణీతో పేదల జీవితాలకు భద్రత, భరోసా లభిస్తుందన్నారు. నియోజకవర్గంలోని అర్హులైన ప్రతి ఒక్కరికి పింఛను అందే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## "సారథ్యం" (బలమైన బిజెపి - బలమైన భారత్) బహిరంగ సభలో పాల్గొన్న ఎమ్మెల్యే నల్లమిల్లి.



**తూర్పుగోదావరి జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 01:** ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ. .భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా బాధ్యతలు చేపట్టిన శ్రీ పివిఎన్ మాధవ్ "సారథ్యం" పేరుతో బలమైన భారత్ - బలమైన బిజెపి అనే నినాదంతో తూర్పుగోదావరి జిల్లా పర్యటన నేపథ్యంలో మొట్టమొదటిసారిగా తూర్పుగోదావరి జిల్లాకు విచ్చేయడం జరిగింది. ఎన్డీఏ భాగస్వామ్యాలు, ఎన్డీఏ కూటమి మరియు బిజెపి బలోపేతం కోసం భారతీయ జనతా పార్టీ అనేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది. ఎన్డీఏ కూటమి గాని, భాగస్వామ్య పక్షాలు గాని ఏ విధంగా పురోగతి సాధిస్తున్నాయో రెండు రోజుల క్రితం వచ్చిన ఇండియా టుడే సర్వేలో తేటతెల్లం కావడం జరిగింది. ఇప్పటికిప్పుడు ఎన్నికలు జరిగితే ఎన్డీఏ కూటమి 324 స్థానాలు, ఇండియా కూటమి 208 స్థానాలు సాధించే అవకాశం ఉందని ఆ సర్వేలో తేల్చడం జరిగింది. అదేవిధంగా రాష్ట్రంలో ఎన్డీఏ కూటమికి ఇప్పటికే ఉన్న 21 స్థానాలకు అదనంగా ఒకటో రెండో ఇంకా పెరిగే అవకాశం ఉందని ఇండియా టుడే మూడ్ ఆఫ్ ది నేషన్ సర్వే వెల్లడించడం జరిగింది. ఈరోజు జగన్మోహన్ రెడ్డి గానీ, రాహుల్ గాంధీ గానీ వారి ప్రవర్తన చిన్న పిల్లల ప్రవర్తన మాదిరిగా ఉంది తప్పించి, పరిణీతి చెందిన రాజకీయనేతల తీరులా లేదు. ఈరోజు ప్రపంచ వ్యాప్తంగా భారతదేశానికి ఎంత మద్దతు లభిస్తుందో తెలియవస్తుంది. ప్రపంచంలోని అన్ని దేశాల మద్దతు భారత్ కు ఈరోజు లభిస్తా ఉంది. దీనికి ఏకైక కారణం కేవలం నరేంద్ర మోడీ పరిపాలన వలన మాత్రమే. అందువల్లనే దేశ ప్రజలు ఈరోజు మరోసారి బిజెపిని గెలిపించాలని నిశ్చయంతో ఉన్నారని ఇండియా టుడే సర్వేలో వెల్లడైంది. దేశంలో,రాష్ట్రంలో డబుల్ ఇంజన్ సర్కార్ అభివృద్ధి సంక్షేమాలు అందించడం ద్వారా బలమైన భారతదేశం, బలమైన భారతీయ జనతా పార్టీని నిర్మించే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామన్న అనపర్తి శాసనసభ్యులు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి.

# సూపర్ సిక్స్... సూపర్ హిట్, ఆనాడు ఇచ్చినమాట ..
# ఈనాడు నిలబెట్టు కున్నాం-మంత్రి సుభాష్

- సీఎం చంద్రబాబు చిత్రపటానికి మహిళల పాలాభిషేకం
- స్త్రీ శక్తి పథకంతో మహిళల్లో ఆత్మ గౌరవం, సాధికారత
- తల్లీ, చెల్లి విలువ తెలియని జగన్ రెడ్డికి మహిళల విలువేం తెలుసు
- కూటమి ప్రభుత్వంతోనే మహిళాభ్యున్నతి






**కోనసీమ జిల్లా అంకుశం న్యూస్ రిపోర్టర్ సెప్టెంబర్ 01:** రాష్ట్రం లో ఆడబిడ్డలను, అక్కా చెల్లెమ్మలను సామాజికంగా, ఆర్థికంగా పైకి తీసుకొచ్చి, వారి కాళ్లపై వాళ్లు నిలబడి స్వయం అభివృద్ధి, ఆర్థిక స్వావలంబనతో ఎదగాలన్నదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, మహిళల ఆత్మ గౌరవాన్ని కాపాడే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కృషి చేస్తున్నారని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి సుభాష్ అన్నారు. కూటమి ప్రభుత్వం మహిళలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై హర్షం వ్యక్తం చేస్తూ ద్రాక్షారామంలో నియోజకవర్గస్థాయి "స్త్రీ శక్తి- ఉచిత బస్సు పథకం సక్సెస్ సమావేశం" నిర్వహించారు. తొలుత కూటమి ప్రభుత్వం మహిళలకు అమలు చేస్తున్న పలు సంక్షేమాలపై పలువురు మహిళలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి మహిళలు పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సుభాష్ మాట్లాడుతూ ఇచ్చిన హామీలను ఏడాది తిరగకుండానే 90 శాతం హామీలను అమలు చేసిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, మహిళ సాధికారత, మహిళా స్వావలంబనను దృష్టిలో ఉంచుకొనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి మహిళల అభ్యున్నతికి పెద్దపీట వేసారన్నారు. కుటుంబ వ్యవస్థలో ముఖ్య భాగమైన స్త్రీ శక్తి విధానాన్నే సూపర్ సిక్స్ పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్ ప్రయాణం పథకం కూటమి ప్రభుత్వం అమలు చేస్తుందని, ఇందు కోసం ప్రభుత్వంపై ప్రతి నెలా రూ. 162 కోట్ల చొప్పున ఏడాదికి రూ. 1,942 కోట్ల రూపాయల భారం పడుతుందని, ఈ ప్రయాణ ఖర్చు మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరించి ఏపీఎస్ఆర్టీసీకి చెల్లిస్తుందన్నారు. ముఖ్యంగా బాలురతో పాటు, బాలికల విద్యకు ఎంతో ప్రోత్సాహకంగా తల్లికి వందనం పథకం అని, పేదరికంలో ఉన్న కుటుంబాలు బాలికలను ఉన్నతంగా చదివించాలనే ఆలోచనను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తల్లికి వందనం పథకం అమలు చేసి ఆడబిడ్డల చదువుకు అండగా నిలిచారని తెలిపారు. ఈ సందర్భంగా ఏఎంసీ చైర్మన్ అక్కల రిశ్వంత రాయ్, నియోజకవర్గ పరిశీలకులు కాకినాడ రామారావు, జనసేన ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్, కూటమి పార్టీ సీనియర్ నాయకులు వాసంశెట్టి సత్యం మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రతి పేద కుటుంబానికి ఆర్థిక తోడ్పాటు అందించి, మహిళలకు ఆర్థికంగా భరోసా ఇవ్వడం జరుగుతుందని, మహిళా సంక్షేమానికి పెద్దపీట వేసి సూపర్ సిక్స్ పథకాలకు సీఎం నారా చంద్రబాబు నాయుడు శ్రీకారం చుట్టారన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపే సూపర్ సిక్స్ పథకాలు అమలు చేశారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో స్త్రీ శక్తి అమలు చేశారని, పథకం అమలు తర్వాత మహిళల ప్రయాణ సంఖ్య 40 శాతం నుంచి అనూహ్యంగా 67 శాతానికి పెరిగిందని, ఏపీఎస్ఆర్టీసీ బస్సుల్లో 74 శాతమున్న ఐదు రకాల బస్సులైన పల్లెవెలుగు, అల్ట్రా పల్లెవెలుగు, ఎక్స్ ప్రెస్, సిటీ ఆర్డినరీ, మెట్రో ఎక్స్ప్రెస్ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణం సాగించవచ్చు అన్నారు. ఆర్టీసీలో మొత్తం 11,449 బస్సులు ఉండగా 8,458 బస్సుల్లో ఉచిత ప్రయాణానికి అనుమతిస్తోందని, రాష్ట్ర వ్యాప్తంగా సగటున రోజుకు 25 లక్షల మంది మహిళలు, బాలికలు ఉచితంగా బస్సు ప్రయాణం చేస్తూతున్నారన్నారు. గ్రామీణ ప్రాంత మహిళలు, బాలికలు పట్టణాల్లో ఉన్నత చదువులు, ఇతర ఉద్యోగాలు చేసుకునే అవకాశం వారికి లభిస్తుందని తెలిపారు.

స్త్రీ శక్తి పథకం ద్వారా ప్రతి పేద కుటుంబంలో ప్రయాణ ఛార్జీల రూపంలో నెలకు రూ. 1000 నుంచి రూ. 1500 వరకు ఆదా అవుతుందన్నారు. అలాగే దీపం -2 పథకం ద్వారా ప్రతి కుటుంబానికి మూడు ఎల్పీజీ సిలిండర్లు ఉచితంగా అందజేయడంతో పేద మధ్యతరగతి కుటుంబాలపై పడే ఆర్థిక భారం తగ్గిందని, పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మహిళా నాయకులు జాస్తి విజయలక్ష్మి, బళ్ళ లక్ష్మి, వయిట్ల గజలక్ష్మి, విజయలక్ష్మి, పెద్ద ఎత్తున వీర మహిళలు, కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## అనంతకార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఏకగ్రీవం

- అభినందనలు తెలిపిన అనంత, నరేష్‌రెడ్డి, శైలజానాథ్





**అంకుశం న్యూస్అనంతపురం, సెప్టెంబర్ 1 :** అనంతపురం జిల్లా అనంతపురం నగర కార్పొరేషన్ స్టాండింగ్ కమిటీ ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయి అనంత కార్పొరేషన్ లో మరోసారి వైఎస్ఆర్పిపి తన బలాన్ని నిరూపించుకుందిఅనంతపురం నగర పాలక సంస్థ స్టాండింగ్ కమిటీ నూతన సభ్యులు మాజీ ఎమ్మెల్యే, వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డిని ఆయన స్వగృహంలో సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. తమకు స్టాండింగ్ కమిటీలో అవకాశం కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రజల సమస్యలపై గళం విప్పితూనే అనంతపురం నగర అభివృద్ధికి కృషి చేయాలని అనంత వెంకటరామిరెడ్డి వారికి సూచించారు. అనంతను కలిసిన వారిలో స్టాండింగ్ కమిటీ సభ్యులు బి.లావణ్య, ఎం.దేవి, పి.రామాంజినమ్మ, కె.జయలలిత, జి.మల్లికార్జున ఉన్నారు. కాగా అనంతపురం కార్పొరేషన్‌లో స్టాండింగ్ కమిటీలోని ఐదు స్థానాలకు గత నెలలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైంది. ఐదుగురు మాత్రమే నామినేషన్లు వేయడంతో వారంతా ఏకగ్రీవమయ్యారు. ఇదిలా ఉండగా అనంత వెంకటరామిరెడ్డి స్వగృహంలో స్టాండింగ్ కమిటీ సభ్యులను వైసీపీ అనంతపురం పార్లమెంట్ పరిశీలకులు నరేష్‌రెడ్డి, మాజీ మంత్రి శైలజానాథ్ అభినందనలు తెలియజేశారు.

## నిమ్మ రాజు చలపతిరావుకు ఘన సన్మానం



**అంకుశం న్యూస్ గుంటూరు సెప్టెంబర్ 1:** ప్రముఖ జర్నలిస్టు, రచయిత పున్నా కృష్ణమూర్తి ని గుంటూరులో రెండున్నర దశాబ్దాల క్రితం వివిధ దినపత్రికలలో స్టాఫ్ రిపోర్టర్లుగా, రిపోర్టర్లుగా పనిచేసిన ఆయన సహచరులు ఘనంగా సత్కరించారు. ఆదివారం రాత్రి గుంటూరులోని భారతీయ విద్యాభవన్‌లో పున్నా కృష్ణమూర్తి రచించిన " ధరిణికోట %-%నాగార్జునకొండ శిల్పసంపద సచిత్ర వ్యాసంకలనం " పుస్కావిష్కరణ సభ మాజీమంత్రివర్యులు డొక్కా మాణిక్యవరప్రసాద్ అధ్యక్షతన జరింగింది. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టులు నిమ్మరాజు చలపతిరావు, సయ్యద్ నశీర్ అహమ్మద్, యస్. రవికుమార్, యస్.యం. సందాని, బి.యల్. నారాయణ, అవ్వారు శ్రీనివాసరావులు పున్నా కృష్ణమూర్తిని దుశ్శాలువతో సత్కరించి రెండున్నర దశాబ్దాల క్రితం నాటి తమ జ్ఞాపకాలను పంచుకున్నారు.

## సిపిఐ రాష్ట్ర కార్యదర్శి
## కే.రామకృష్ణ లేపాక్షి రాక

- విశాలాంధ్ర పత్రికా విలేకరుల శిక్షణా తరగతులను ప్రారంభం



**అంకుశం న్యూస్ హిందూపూర్ సెప్టెంబర్ 1:** సత్యసాయి జిల్లాలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ పర్యటించనున్నారు ఎందుకు సంబంధించిన ఏర్పాట్లు సిపిఐ పార్టీ శ్రేణులు ఘనంగా ఏర్పాట్లు చేస్తున్నారురేపు లేపాక్షికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ గారు వస్తున్నట్లు ఈరోజు సిపిఐ హిందూపురం కార్యదర్శి కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. రేపాటి నుండి మూడు రోజులు 2,3,4వ తేదీలలో లేపాక్షి పట్టణం నందు రాయలసీమ జోన్ విశాలాంధ్ర పత్రిక విలేకరుల శిక్షణా తరగతులు లేపాక్షి నంది విగ్రహం వెనక నందు ఆర్జెహెచ్ ఫంక్షన్ హాల్ నందు జరుగును. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడానికి సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కామ్రేడ్ కే రామకృష్ణ మరియు సిపిఐ జిల్లా కార్యదర్శి కామ్రేడ్ వేమయ్య యాదవ్ హాజరవుతున్నారు. కావున మీడియా మిత్రులు ఉదయం 11 గంటలకు హాజరు కావాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. అలాగే సిపిఐ పార్టీ కార్యవర్గ సభ్యులు, మరియు లేపాక్షి, చిలమత్తూరు, పరిగి, సోమందేపల్లి మండల కార్యదర్శులు, సహాయ కార్యదర్శిలు, ముఖ్య నాయకులు ఈ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా కనిశెట్టిపల్లి వినోద్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు

# పెన్షన్ల పంపిణీ సుజావుగా పూర్తి చేయాలి

-: జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి,

-: అనంతపురం రూరల్ లోని చియ్యేడు గ్రామంలో లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లను పంపిణీ చేసిన జిల్లా కలెక్టర్..





**అంకుశం న్యూస్ అనంతపురం, సెప్టెంబర్ 01 :** అనంతపురం రూరల్ మండలంలోని చియ్యేడు గ్రామంలో సోమవారం ఎన్టీఆర్ భరోసా పథకం కింద లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, స్వయంగా పెన్షన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ లబ్ధిదారులతో మాట్లాడుతూ పలు వివరాలను ఆరా తీశారు. సచివాలయ ఉద్యోగులు ప్రతినెలా ఇంటి వద్దకే వచ్చి పెన్షన్లను పంపిణీ చేస్తున్నారా, ప్రభుత్వం ఇచ్చిన పెన్షన్ డబ్బు సరిపోతుందా, మీకు ఉపయోగపడుతోందా, ఎందుకు ఉపయోగించు - కుంటున్నారు, ఇందులో పొదుపు ఏమైనా చేస్తున్నారా అంటూ పలు వివరాలు జిల్లా కలెక్టర్ అడిగారు. మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా, ప్రభుత్వం నుంచి ఏమైనా సహాయం చేయగలుగుతామా అంటూ జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం కింద పెన్షన్ల పంపిణీ సుజావుగా పూర్తి చేయాలని ఆదేశించారు. లబ్ధిదారుల ఇంటివద్దకే వెళ్లి పెన్షన్ ఇవ్వాలన్నారు. జిల్లాలో ఎన్టీఆర్ భరోసా పథకం కింద మొత్తం 2,80,471 పెన్షన్లు ఉన్నాయని, పెన్షన్ల కోసం 123 కోట్ల 86 లక్షల రూపాయలను పంపిణీ చేయడం జరుగుతోందన్నారు. పెన్షన్లను పూర్తి స్థాయిలో పంపిణీ చేయాలన్నారు. ప్రభుత్వం అందించిన పెన్షన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ టి.గంగాధర్ రెడ్డి, డిఆర్డీఏ పిడి శైలజ, డిపిఓ నాగరాజు నాయుడు, జెడ్పి సీఈవో శివశంకర్, డ్వామా పీడీ సలీం బాషా, ఎంపిడిఓ దివాకర్, సచివాలయ ఉద్యోగులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

# అనంతలో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం





- తాడిపత్రి సంఘటనపై కఠిన చర్యలు
- గణేష్ ఊరేగింపు సందర్భంగా ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోండి
- జిల్లా ఎస్పీ పి.జగదీష్

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం సెప్టెంబర్ 1:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాల్లో ప్రశాంతంగా గణేష్ నిమజ్జనం జరిగిందని ఎక్కడా ఎటువంటి సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చర్యలు తీసుకున్నామని అనంతపురం జిల్లా ఎస్పీ పి జగదీష్ అన్నారు తాడిపత్రిలో జరిగిన సంఘటనపై పోలీస్ శాఖ కఠినంగా వ్యవహరిస్తుందని ఎంతటి వారినైనా వదిలే సమస్య లేదని వారిపై చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ జగదీష్ అన్నారుతాడిపత్రిలో జరిగిన సంఘటన చిన్న సంఘటనని వెంటనే పోలీసులు అప్రమత్తమై చర్యలు తీసుకున్నారని అన్ని ప్రాంతాల్లోనూ ప్రజల సహకారంతో నిమజ్జనం ప్రశాంతంగా ముగించామని జిల్లా ఎస్పీ జగదీష్ వివరించారు. జిల్లా కేంద్రంలోని ప్రధాన కూడళ్లు, నిమజ్జన ప్రదేశాలను జిల్లా ఎస్పీ పి.జగదీష్ పరిశీలించారు. ఆదివారం సాయంత్రం స్థానిక సప్తగిరి సర్కిల్, క్లాక్ టవర్ , తదితర ప్రాంతాలలో పర్యటించారు. ఈరోజు నిమజ్జనంలో భాగంగా అనంతపురం, పరిసర గ్రామాలలోని వినాయక ప్రతిమలకు నిమజ్జనం చేపట్టారు. కొడిమి, రాచానపల్లి నిమజ్జనం పాయింట్లను సందర్శించి అక్కడి పరిస్థితులను సమీక్షించారు. ఇప్పటి వరకు ఎన్ని ప్రతిమలు నిమజ్జనం చేశారు, ఇంకా ఎన్ని వచ్చే అవకాశముందని అడిగి తెలుసుకున్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ముగించాలని సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు అనంతపురం అర్బన్ డీఎస్పీ వి.శ్రీనివాసరావు, తదితరులు వెంట వెళ్లారు.


## బైరెడ్డి వారి నామకరణ
## మహోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర





**కనిగిరి సెప్టెంబర్ 1 అంకుశం న్యూస్:** కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బైరెడ్డి జయరామిరెడ్డి, కీర్తిశేషులు శ్రీమతి నిర్మలాదేవి దంపతుల కుమారుడు జస్వంత్ రెడ్డి, శ్రీమతి అనూష దంపతుల కుమార్తెకు సోమవారం పామూరు లోని శివాలయంలో ప్రధాన అర్చకులు పేద మంత్రాల నడుమ చిన్నారికి ఆద్య అను నామకరణం చేశారు. ఈ నామకరణం మహోత్సవంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొని చిన్నారి ఆద్యను అక్షింతలతో ఆశీర్వదించి దీర్ఘాయుష్మాన్ భవ అని దీవించారు. ఈ కార్యక్రమంలో సిఎస్ పురం సింగిల్ విండో మాజీ అధ్యక్షులు బోయిళ్ళ నారాయణరెడ్డి, పామూరు సింగిల్ విండో అధ్యక్షులు ఉప్పలపాటి హరిబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ పాలపర్తి వెంకటేశ్వర్లు దంపతులు, కనిగిరి నియోజకవర్గ బిజెపి ఇన్చార్జి కొండిశెట్టి వెంకటరమణయ్య, పామూరు పంచాయతీ కార్యదర్శి అరవిందా రెడ్డి ,పామూరు పట్టణ టిడిపి అధ్యక్షులు సయ్యద్ అమీర్ బాబు, ఉపాధ్యక్షులు ఇర్రి కోటిరెడ్డి, కొండా నరసింహులు, బండ్ల నారాయణ, పాయల తిరుపతయ్య, తడిక మళ్ల సుబ్బారావు,ఓగూరి ఏడుకొండలు, బద్దిపూడి మార్క్, టిడిపి ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ గౌస్ బాషా, హాజీ మస్తాన్, మొబీనా మౌలాలి, హాజీ గౌస్, బైరెడ్డి రమణారెడ్డి, కృష్ణారెడ్డి, వెంగళ్ రెడ్డి,మణి భూషణ్ రెడ్డి, మడతల వెంకట్ రెడ్డి, రెక్కల రమణారెడ్డి, దేవి రెడ్డి బాలు మహేంద్ర రెడ్డి, బైరెడ్డి వారి కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు భారీ సంఖ్యలో పాల్గొని చిరంజీవి ఆద్య ను ఆశీర్వదించారు.

## ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్య మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సందర్బంగా రక్త దాన శిబిరం ఏర్పాటు



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 1:** ఒకో బొట్టు రక్తం - ఒక ప్రాణానికి జీవాధారం... ధర్మవరం ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల పక్కన 1 టౌన్ పోలీస్ స్టేషన్ ఎదురుగా ధర్మవరం. సమయం: 09:00 ఉదయం నుండి సాయంత్రం 06:00 పీఎం వరకూ ఉచిత రక్త దాన శిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు జన సేన బీసీ సంక్షేమ సంఘం నాయకులు బి. సి. మల్లన్న తెలిపారు. ఈ కార్యక్రమం లో ముఖ్య నిర్వాహకులుగా జనసేన రాష్ట్ర నాయకులు చిలకం మధు సూధన రెడ్డి,స్థానిక నాయకులు రాజారెడ్డి, అడ్డగిరి శ్యామ్ కుమార్ తదితరులు పాల్గొంటారు. ప్రతి ఒక్కరూ ఈ మెగా బ్లడ్ డొనేషన్ క్యాంపులో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ధర్మవరం జనసేన వారు తెలిపారు.

## యన్. టి. ఆర్. భరోసా పెన్షన్ పంపిణీ విజయవంతం!



**అంకుశం న్యూస్ ధర్మవరం సెప్టెంబర్ 1:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసే యన్. టి. ఆర్. భరోసా పెన్షన్ లను ధర్మవరం నియోజకవర్గం ముదిగుబ్బ రామస్వామి తండా గ్రామం లో హిందూపురం పార్లమెంట్ టీడీపీ కో ఆర్డినేటర్, కనావత్ హేమలత భాయ్ చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో వృద్దులకు పెన్షన్ సకాలంలో అందజేస్తున్నారని, కొత్త పెన్షన్ లను త్వరలో మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. వీటిపై ప్రతిపక్షం విమర్శలు ఎవరూ నమ్మవద్దని ఆమె అన్నారు.